క్లుప్తంగా

మెగా వైద్య శిబిరం



శిబిరంలో సేవలను పర్యవేక్షిస్తున్న జెడ్పీటీసీ సరస్వతి, నిర్మల

రామభద్రపురం: కొట్టక్కి గ్రామంలోని ఏఎస్ఎన్ కల్యాణ మండపంలో జెడ్పీటీసీ సభ్యు రాలు అప్పికొండ సరస్వతి, వైఎస్సార్ సీపీ మండల నాయకురాలు అప్పికొండ నిర్మల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేషస్పందన లభించిం ది.శిబిరంలో 200 మందికి విశాఖపట్నానికి చెందిన ఎంఏజీఎం, సెవెన్‌హిల్స్, మహాత్మ గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, విజయనగరం పుష్పగిరి కంటి ఆస్పత్రికి చెందిన వైద్యులు వివిధ వైద్యపరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే గుండె,నరాల సంబంధిత సమస్యల తో బాధపడు తున్న 20 మందిని మెరుగైన వైద్యం కోసం ఎంఏజీఎం,సెవెన్‌హిల్స్ ఆస్ప త్రికి, మరో 20 మందిని కంటి శస్త్రచికిత్సల కోసం పుష్పగిరి కంటి ఆస్పత్రికి పంపించారు. వైద్యాధికారులు వరప్రసాద్,పాల్,హారిక, క్యాంప్ కో-ఆర్డినేటర్లు స్వాతి శ్రీ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మెంటాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన నలుగురు విద్యార్థులు ఏపీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికయ్యారని హెచ్ఎం జి.వి.రఘు రాం, వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి బుధవారం తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో 9వ తరగతి విద్యార్థులు ఎస్.చం ద్రమౌళి, పి.ధనుంజయ, జి.భోగరాజు 8వ తరగతి విద్యార్థి టి.అఖిల్ జిల్లా జట్టుకు ఎంపి కయ్యారు. వీరు ఈనెల 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొననున్నారు. అలాగే జూనియర్స్ విభాగం లో విద్యార్థులు ఎస్.చంద్రమౌళి, పి.ధనుం జయ అర్హత సాధించారు. సెప్టెంబరు 8 నుంచి 10వ తేదీ వరకు అనంతపురంలో నిర్వహించే పోటీలకు హాజరు కానున్నారని హెచ్ఎం చెప్పారు. విద్యార్థులను, పూర్వ వ్యాయామ ఉపాధ్యాయుడు టి.శ్రీనివాసరావును, హెచ్ ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐటీఐలో మిగులుసీట్లకు దరఖాస్తులాహ్వానం

రాజాం సిటీ: స్థానిక ఐటీఐలో వివిధ ట్రేడుల్లో మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులాహ్వానిస్తు న్నట్టు ప్రిన్సిపాల్ బి.భాస్కరరావు బుధవారం ఓ ప్రక టనలో తెలిపారు. పదోత రగతి ఉత్తీర్ణులై, ఆసక్తి ఉన్న వారు ఈనెల 26లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచిం చారు. దరఖాస్తు చేసు కున్నవారంతా ఈనెల 27లోగా కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులంతా పదోతరగతి సర్టిఫికెట్, కులధ్రు వీకరణపత్రం, ఆధార్‌కార్డు, ఆధార్‌లింకై న ఫోన్ నెంబర్, టీసీ, పాస్‌పోర్టుసైజు ఫొటోలతో 29న నిర్వహించనున్న మూడో విడత కౌన్సెలిం గ్‌కు హాజరుకావాలని తెలిపారు. వివరాలకు 90000 96048, 99595 02238 ఫోన్ నెం బర్లను సంప్రదించాలని సూచించారు.

వర్షాల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లలేదు



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్డీఓ రామమోహనరావు

తెర్లాం: అల్పపీడనం ప్రభావంతో తాజాగా కురిసిన వర్షాల వల్ల బొబ్బిలి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఎలాంటి నష్టం జరగలేదని బొబ్బిలి ఆర్డీఓ జె.వి.వి.రామమోహనరావు అన్నా రు.స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని బుధ వారం ఆయన సందర్శించారు.ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ బొబ్బిలి రెవెన్యూ డివిజన్ పరిధిలో వర్షాల కారణంగా పం టలకు, రోడ్లు, చెరువులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదని స్పష్టంచేశారు. గతంలో వర్షాలకు తెర్లాం మండలంలోని నందిగాం ముంపునకు గురైందని, తెర్లాం పీహెచ్‌సీ వద్ద మంగళి గెడ్డ గ్రొయిన్స్‌పై ఉన్న కాజ్‌వేపై నీటి ప్రవాహం కార ణంగా వాహనాల రాకపోకలు నిలిచిపోయా యని, ఈ వర్షాలకు అలాంటి సమస్య తలెత్త కుండా తహసీల్దార్ హేమంత్‌కుమార్ ముం దస్తు చర్యలు తీసుకున్నారని చెప్పారు. అనం తరం ఆయన వీఆర్‌ఓలతో సమావేశమ య్యారు.

స్వామిత్వ సర్వే ప్రారంభం

రాజాం: మండలంలోని ఆగూరు, గడిముడి దాం గ్రామాల్లో స్వామిత్వ సర్వే బుధవారం ప్రారంభమైంది. గ్రామ కంఠాలు, పోరంబోకు స్థలాలు, నివాసాలు, జిరాయితీ భూములు గుర్తించేందుకు ఈసర్వే చేస్తున్నామని ఎంపీ డీఓ వి. శ్రీనివాసరావు వెల్లడించారు. ఆయా గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఎంపీడీఓ పరిశీలించారు.

మట్టి గణపతే..మహా గణపతి

- పర్యావరణ హితం మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దాం
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలతో అనర్థాలు
- వినాయక చవితి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మండపాలు
- మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు



మట్టి వినాయక ప్రతిమలు

రాజాం సిటీ: వినాయకచవితి రానే వచ్చింది.మరో వారం రోజుల్లో ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఊరు వాడా అంతా ఇప్పటికే సందడి మొద లైంది.గణనాథులను ప్రతిష్ఠించి పూజలు చేసేందుకు పిల్లల నుంచి పెద్దల వరకు అంతా ఉత్సాహంగా మండపాలను సిద్ధం చేస్తున్నారు. పట్టణాలు, గ్రామాల్లో వాడవాడన వినాయక విగ్ర హాలకు మూడు నుంచి పదకొండు రోజుల పాటు పూజించి నిమజ్జనం చేస్తాయి. అయితే ఎంతో ఆర్భాటంగా నిర్వహించే ఈఉత్సవా ల్లో భక్తులు మట్టిగణపతి ప్రతిమలను పూజించాలని పర్యావర ణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు అంటు న్నారు. మట్టితో చేసే వినాయక ప్రతిమలతో పర్యా వరణానికి, జలవనరులకు ఎలాంటి హాని జరగ దని అవగహన కల్పిస్తున్నారు.

మట్టి విగ్రహాలతోనే మేలు..

అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయాలకు అను గుణంగా మట్టి ప్రతిమలనే పూజించాలని పలువురు పెద్దలు అంటున్నారు. కానీ ఎన్నో ఆకృ తుల్లో, హానికర మైన రసాయన రంగులతో వినాయక ప్రతిమలు అందుబాటులోకి రావడంతో యువత, ప్రజలు వాటికి ఆకర్షితులవుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు పర్యావరణానికి హానికరమని తెలిసినప్పటికీ హం గులు, ఆర్భాటాల కోసం నేటి వాటినే మండపాల్లో ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపుతున్నా రు. మట్టి వినాయకులనే పూజించేలా ప్రతి ఒక్కరూ ముం దుకు రావాలని, యువత ఈ దిశగా ఆలోచన చేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

ముందుకొస్తున్న స్వచ్ఛంద సంస్థలు

మట్టితో వినాయక ప్రతిమలు తయారు చేసేందుకు అవసరమైన అచ్చులను పంపిణీ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకొస్తున్నాయి.అలాగే ఆయా సంస్థ లే మట్టి ప్రతిమలను తయారు చేసి పంపిణీ చేస్తున్నాయి. పలు పాఠశాలల్లో విద్యార్థు లకు ఆయా పాఠశాలల హెచ్ఎంల ద్వారా పంపిణీ చేపడుతున్నారు.

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ముప్పు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసే విగ్రహాలు చెరు వులు, నదుల్లో నిమజ్జనం చేసినా అవి తొందరగా కర గవు. ఈ ప్రతిమల్లో జిప్సమ్, గంధకం, మెగ్నీషియం , పాదరసం, సీసం, కాడ్మియం, ఆర్గానిక్స్, కార్బన్ వంటి రసాయనాలు ఉంటాయి. వీటికి పూసిన రంగు లు నీటిని కలుషితం చేస్తాయి. ఈ నీటిని తాగిన పశు వులకు జీర్ణకోశ వ్యవస్థ దెబ్బతింటుంది. రసాయనా లు కలిపిన నీటి మూలంగా చర్మవ్యాధులు వస్తాయి. శరీరంలో నరాలపై ప్రభావం చూపి క్యాన్సర్ వ్యాధికి దారితీస్తుంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ నీటిలో కరగడా నికి కొన్ని నెలల సమయం పడుతుంది. నీరు, నేల, గాలి అన్నింటిపై కాలుష్య ప్రభావం పడుతుంది. రసాయన రంగులు కలిపిన నీరు పంటపొలాలకు అందించడం ద్వారా దిగుబడులు తగ్గడమే కాకుండా ఆహార ఉత్పత్తులు కలుషితమౌతాయి.

అవగాహన కల్పిస్తున్నాం..



మట్టి వినాయక చవితి ఉత్స వాల్లో మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజలు చేసు కోవాలని ఎన్నో ఏళ్లుగా అవ గాహన కల్పిస్తున్నాం. వినాయక ప్రతిమల తయా రీకి సంబంధించి అచ్చులను ప్రభుత్వ పాఠశాల లకు అందజేస్తున్నాం. విద్యార్థులతో మట్టి బొమ్మ లు తయారుచేయించి ఆయా కుటుంబాలకు పం పిణీ చేస్తున్నాం.

–టి.టి.వి.రమణమూర్తి,వికాసతరంగిణి సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి, రాజాం

జంతుజాలానికి ఎంతో ముప్పు



వినాయకచవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమను పూజిం చడం అన్ని విధాలా శ్రేయస్సు. రసాయనాలతో తయారు చేసే విగ్రహాలతో మానవాళికే కాదు జంతు జాలానికి ఎంతో ముప్పు. కాలుష్యానికి కార ణమయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్ర హాలను కాకుండా మట్టి వినాయక ప్రతిమలనే మం డపాల్లో ప్రతిష్ఠించుకోవాలి.

– బి.వి.అచ్యుత్‌కుమార్, మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు, రాజాం

మట్టి వినాయకులనే ప్రోత్సహిద్దాం



మట్టివినాయక విగ్ర హాలను ప్రోత్సహిం చాల్సిన అవసరం యువతలో ఎంతైనా ఉంది. రకరకాల రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాలు ఆకర్ష ణీయంగా కనిపించవచ్చు కానీ వాటి వల్ల చాలా ముప్పు. పర్యావరణానికి హాని తల పెట్టకుండా మట్టి ప్రతిమలతో ఉత్సవాలను చేసుకుందాం. – కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, రెడ్‌క్రాస్ అధ్యక్షులు, రాజాం

పరామర్శ



అప్పలనాయుడి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ విక్రాంత్, నాయకులు

వంగర: మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బెవర అప్పల నాయుడు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ బుధ వారం ఆయన కుటుంబ సభ్యులు బెవర ముర ళీమోహన్, శనపతి అప్పలనాయుడు మాస్టారును పరామర్శించారు. అప్పలనాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామ ర్శించిన వారిలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరణం సుదర్శన రావు, వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వరరావు, సర్పంచ్‌లు పోలిరెడ్డి రమేష్, మరిచెర్ల గంగారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొక్కేల వెంకటప్పల నాయుడు, కాంబోతుల శ్రీనివాసునాయుడు, కన గల పారినాయుడు, బెజ్జిపురం విజయ్‌కుమార్, సాసుబిల్లి బలరాంనాయుడు, తూముల స్వామినాయుడు, పారిశర్ల రామకృష్ణ, కిమిడి చిట్టి బాబు, పెంకి సంపత్‌కుమార్, కాంబోతుల రాము, గొండేల తవిటయ్య మాస్టారు తదితరులున్నారు.

పంచాయతీల్లో ఆడిట్ తప్పనిసరి



రికార్డులు పరిశీలిస్తున్న అసిస్టెంట్ ఆడిట్ అధికారి ప్రభావతి

రామభద్రపురం: అన్ని పంచాయతీల్లో 2024–25 ఆర్థిక సంవత్సరంలో విడుదలైన 15వ ఆర్థిక సంఘం,సాధారణ నిధులకు సం బంధించిన లావాదేవీలపై తప్పనిసరిగా ఆడిట్ చేయించుకోవాలని అసిస్టెంట్ ఆడిట్ అధికారి సీహెచ్.ప్రభావతి అన్నారు. బుధ వారం ఆమె స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో డిప్యూటీ ఎంపీడీఓ వెంకటరమ ణ,సీనియర్ ఆడిటర్ ఎం.కృష్ణతో కలిసి మండ లంలోని 22 పంచాయతీల కార్యదర్శులతో సమావేశమయ్యారు. అలాగే ఎంపీడీఓ కార్యా లయంలో 15వ ఆర్థిక సంఘం,సాధారణ నిధులకు సంబంధించి రికార్డులను పరిశీలిం చారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన ఆర్థిక సం ఘం నిధులను అభివృద్ధి పనులకు పారదర్శ కంగా వినియోగించేలా చేయడం కోసం ఆడిట్ చేపడుతున్నట్టు చెప్పారు. పంచాయతీల వారీగా గురువారం నుంచి ఆడిట్ ప్రారంభిస్తా మన్నారు. మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపు శ్రీరాము లునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎం నిర్వాహకుల కష్టాలు కనిపించడం లేదా..?



ఎండీఎం నిర్వాహకుల సమావేశంలో మాట్లాడుతున్న రామ్మూర్తినాయుడు

రాజాం సిటీ: మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకు ల(ఎండీఎం) కష్టాలు, వారి బాధలు రాష్ట్ర ప్రభు త్వానికి కనిపించడం లేదా అని మండల కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు సీహెచ్.రామ్మూర్తి నాయుడు ప్రశ్నించారు. మండలంలోని పలు పాఠ శాలలకు చెందిన మధ్యాహ్న భోజన పథకం నిర్వా హకుల సమావేశం రాజాం పట్టణంలో బుధవారం జరిగింది. ఈసందర్భంగా రామ్మూర్తినాయుడు మాట్లాడుతూ వంట నిర్వాహకులకు కనీస వేత నాలు అమలు చేయకుండా 20 ఏళ్లుగా నెలకు రూ.3వేలు గౌరవవేతనం ఇచ్చి వెట్టిచాకిరీ చేయిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 9,10, ఇంటర్మీడి యట్ విద్యార్థులకు వంట చేస్తున్న వారికి వేతనాలు లేవు సరికదా, నెలల కొద్దీ బిల్లులు బకాయిలు ఉం చితే వంటలు చేసేదెలా అని మండిపడ్డారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచకపోతే పిల్లలకు మెనూ ప్రకారం భోజనాలు అందించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మెనూ చార్జీలు ఒక్కో విద్యార్థికి కనీసం రూ. 20, కాలేజీ విద్యార్థికి రూ.30 ఇవ్వాలని కోరారు. కనీస వేతనం రూ. 20వేలు అమలు చేయాలని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతీ నెల 5వతే దీలోగా వేతనాలు, బిల్లులు చెల్లించాలని, ఐడీ కార్డు లు, రెండు జతల యూనిఫాం దుస్తులు అందిం చాలని డిమాండ్ చేశారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సర ఫరా చేయాలని, వంట చేసేటప్పుడు ప్రమాదవ శాత్తు మరణించే వారి కుటుంబానికి రూ. 20లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, 12 నెలల వేతనాలు చెల్లించాలని కోరారు. ఎండీఎం నిర్వాహకులు హై మావతి, లక్ష్మి, రాములమ్మ, రామలక్ష్మి, చంద్రకళ, రమణమ్మ, చిన్నమ్మడు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

దివ్యాంగులకు పింఛన్ తొలగించడం దారుణం



మాట్లాడుతున్న ఎంపీపీ సన్యాసినాయుడు

మెంటాడ: దివ్యాంగులకు పింఛన్ తొలగిం చడం దారు ణమని ఎంపీపీ రెడ్డి సన్యాసి నాయుడు ఆరోపించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధ వారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండ లంలో 864 మంది దివ్యాంగులు పింఛన్ పొందు తున్నారని చెప్పారు. వీరిలో 262 మందిని కూటమి ప్రభుత్వం అనర్హులుగా గుర్తించి, సెప్టెంబర్ నుంచి పింఛన్ నిలిపివే యనున్నట్లు వారికి అధికారుల ద్వారా నోటీసులు అందించడం అన్యాయమ న్నారు. పింఛన్ల తొలగింపుతో ప్రభుత్వంపై వ్యతిరే కత వస్తుండడంతో రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసు కోవాలని చెబుతున్నారని, దివ్యాంగులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. చింటలవలస సర్పంచ్ కలిశెట్టి సూర్యనారాయణ పాల్గొన్నారు.

మెనూ పాటించాలి

రాజాం/ రేగిడి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థు లకు మధ్యాహ్న భోజనాలను మెనూ ప్రకారం అం దించాలని రాజాం, రేగిడి ఎంఈఓలు యాగాటి దుర్గారావు, ఎం.వి.ప్రసాదరావు వంట నిర్వాహకు లకు సూచించారు. రాజాం మండలంలోని ఇల్లం నాయుడువలస ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ దుర్గారావు, రేగిడి మండలంలోని చిన్నయ్యపేట ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ ఎం.వి.ప్రసాద రావు బుధవారం తనిఖీలు చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు, ఇతర రికార్డులు, మధ్యాహ్న భోజన వంటలను పరిశీలించారు. అలాగే విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. వంట నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎం ఈఓలు వెంట హెచ్ఎంలు జి.వెంకటరావు, కిమిడి గౌరి, ఉపాధ్యాయులు ఉన్నారు.

గీతా పారాయణం

రాజాం: పట్టణంలో లక్కీషాపింగ్ మాల్ ఎదురుగా ఏర్పాటుచేసిన శ్రీకృష్ణుని మండపం వద్ద కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరుల ఆశీస్సులతో ఈ కార్య క్రమాలు నిర్వహిస్తున్నామని బొద్దాంకు చెందిన త్రై త సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు వెల్లడించారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ప్రత్యేక పూజ లు నిర్వహించి, అనం తరం భగవద్గీత పారాయణం చేశారు. రాజాం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు, బొద్దాం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

జీవామృతం తయారీపై అవగాహన

రేగిడి: మండలంలోని వన్నలి గ్రామంలో రైతులకు జీవామృతం తయారీపై ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్ పీలు పైల తవిటినాయుడు, రమణ బుధవారం అవ గాహన కల్పించారు. వరి పంట తెగుళ్లబారిన పడ కుండా, పంట ఆరోగ్యంగా ఉండేందుకు జీవామృ తం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. కిలో బెల్లం, కిలో శనగపిండి, పదిలీటర్ల గోమూత్రం తదితర వస్తుసామగ్రిని ఒక టబ్బులో వేసి మూడు రోజులపాటు మురగపెట్టడం ద్వారా జీవామృతం తయారవుతుందని, దీన్ని ఎకరానికి ఏడు ట్యాంకు లు పిచికారీ చేసుకోవాలని సూచించారు.

సద్గుణాలను అలవర్చుకోవాలి

రాజాం సిటీ: విద్యార్థులు సద్గుణాలను అలవర్చు కోవడంతో జీవిత లక్ష్యాలను సాధించవచ్చని పాల కొండకు చెందిన సత్యసాయి సేవాసమితి ఆధ్యా త్మిక వక్త ఎస్.వి.రమణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మానవతా విలువ లు అనే అంశంపై బుధవారం అవగాహన కల్పిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సద్బుద్ధి, సత్యనిరతి, భక్తి, క్రమశిక్షణ, కర్తవ్యపాలన, నేర్పునిచ్చేవిద్య వంటి ఆరు రకాల నైపుణ్యాలు, ఆరు రకాల గుణాలు కలిగిఉండాల న్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.స్వప్నహైందవి, అధ్యా పకులు పాల్గొన్నారు.

ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఈఓ శ్యామలరావు

వంగర: సంగాం గ్రామంలోని సంగమేశ్వరస్వామి ఆలయం ట్రస్టు బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం ఆలయ ఆవరణలో బుధవారం నిర్వహించారు. బోర్డు చైర్మన్‌గా బోను ఆనందరావు, సభ్యులు గా యు.చిన్నంనాయుడు, పి.రమణమూర్తి, కె.చిన్న మ్మడు, జె.పార్వతి, టి.సత్యవతి, బి.చంద్రకళ, బి.ల క్ష్మి, ప్రధాన అర్చకులు, ఎక్స్‌అఫీసియో సభ్యులుగా సిద్ధాంతం గణపతిని నియమిస్తూ దేవదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆలయ ఆవర ణలో ఈఓ పొన్నాడ శ్యామలరావు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సర్పంచ్ బొడ్రోతు శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ బాబు

- 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ'లో డాక్టర్ తలే రాజేష్



చంద్రబాబు మోసాలపై ప్రచారం చేస్తున్న డాక్టర్ తలే రాజేష్, తదితరులు

రాజాం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అబద్ధాలకు అంబాసిడర్ అని రాజాం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ అన్నారు. రాజాం మున్సి పాలిటీ పరిధి గోపాలపురం గ్రామంలో బుధవారం 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి రాజేష్ ఇంటింటికీ వెళ్లి ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కోసం చంద్ర బాబు నాయుడు సూపర్ సిక్స్‌తో పాటు వందల హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులెత్తేశారని ఆరోపించారు. ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేక చతికిలపడిన కూటమి ప్రభుత్వం వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి అధికారాన్ని దుర్విని యోగం చేస్తోందని ఆరోపించారు. కూటమి 14 నెలల పాలనలో కొత్త గా ఒక్క పింఛన్ కూడా మంజూరు చేయకపోగా, ఎన్నో ఏళ్లగా పింఛన్లు అందుకుంటున్న దివ్యాంగు లకు పింఛన్ తొలగించడం అన్యాయమన్నారు. వైఎస్సార్‌సీపీ రాజాం పట్టణ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ పెన్షనర్ల విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పాలవలస శ్యామ్, కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగేంద్ర, పార్టీ పట్టణ కార్యదర్శి శాసపు వేణుగోపాల నాయుడు, అధికార ప్రతినిధి ఆసపు సూర్యం, స్థానిక నేత లు బగ్గ హరనాథరావు, ఉంగటి గోవిం ద, వాన అప్పలనాయుడు, గుండ అసిరినాయుడు, ఉంగటి అప్పలనాయుడు, నరసింహనాయుడు, నాని, వాన సాయి, బట్న రమణ, ఎం.షణ్ముఖ రావు, జి.శేఖర్, పి.ఆదినారాయణ, టి.శంకరరావు, ఎం.పెంటయ్య, ఎం.రమణారావు, ఎం.శ్రీను, బి.రామినాయుడు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ హామీలు గాలి మాటలేనా..?



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాలు,విద్యార్థులు

బొబ్బిలి: విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇచ్చిన హామీలు గాలి మాటలేనా అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న బాబు ప్రశ్నించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యా లయం వద్ద ఆందోళన చేపట్టారు.ఈసందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి లోకేష్ తన యువగళం పాదయాత్ర లో అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా 60 శాతం మంది విద్యార్థులకు మాత్రమే వారి తల్లుల ఖాతాల్లో డబ్బులు జమయ్యాయని, 40 శాతం విద్యార్థులకు ఇంకా జమ కాలేదన్నారు. విద్యార్థులకు చెల్లిం చాల్సిన ఉపకార వేతనాలు రూ.6,400 కోట్లు పెం డింగ్‌లో ఉన్నాయని,వాటిపై విద్యాశాఖామంత్రి నోరు మెదపడం లేదని విమర్శిం చారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ ఎం.శ్రీనుకు వినతిపత్రం అంద జేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ,మ ణి,జానీ,తారక్ పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం



తలగాంలో స్వమిత్వ సర్వేను పరిశీలిస్తున్న డీడీఓ హేమసుందరరావు

వంగర: పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని చీపురుపల్లి డీడీఓ హేమసుందరరావు అన్నారు. మండలంలోని తల గాం, ఎం.సీతారాంపురం, కొప్పర వలస, కొప్పర పంచాయతీల్లో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామాల్లోవైద్య సిబ్బంది చేపడుతున్న ఫీవర్ సర్వే, సచివాలయ,రెవెన్యూ సిబ్బంది చేపడుతున్న స్వమిత్వ సర్వేను, తాగునీటి ట్యాంకులు, వీధి కాలువలను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నం దున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు. కాలువల్లో పూడిక తీయించడం, తాగునీటి ట్యాంకుల్లో క్లోరినే షన్ తరచూ చేపట్టాలని పంచాయతీ కార్యదర్శు లను ఆదేశించారు.ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్ష లు చేపట్టాలని చెప్పారు.ఆయన వెంట ఎంపీడీఓ ఎస్.రఘునాథాచారి, సచివాలయ సిబ్బంది పాల్గొ న్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు



కోమటిపల్లి సచివాలయానికి వచ్చిన స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న ఎంపీడీఓ రవికుమార్

బొబ్బిలిరూరల్: సచివాలయ సిబ్బంది సమయపా లన పాటించకున్నా, విధుల్లో అలసత్వం వహిం చినా చర్యలు తప్పవని ఎంపీడీఓ పి.రవికుమార్ హెచ్చరించారు. మండలంలోని కోమటిపల్లి,కలవ రాయి సచివాలయాల్లో బుధవారం తనిఖీలు నిర్వ హించారు. సిబ్బంది హాజరు, ఇతర రికార్డులను పరిశీలించారు. అందుబాటులో లేని సిబ్బందిపై ఆరా తీశారు. సచివాలయానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో లేకుంటే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలు అందించే అర్జీలకు సకాలం లో పరిష్కారం చూపాలని చెప్పారు. పింఛన్ నిలిపి వేయనున్న జాబితాలో ఉన్న దివ్యాంగుల నుంచి రీవెరిఫికేషన్ దరఖాస్తులు స్వీకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచిం చారు.అనంతరం గ్రామాల్లో జరుగుతున్న స్వమిత్వ సర్వేను పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఎం పీడీఓ అల్లు భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శు లు ఉన్నారు.

మోసం చేయడం చంద్రబాబుకు అలవాటే


- 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ'లో మాజీ ఎమ్మెల్యే శంబంగి



చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: ఎన్నికల ముందు వందల కొద్దీ హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కి ప్రజలకు వెన్నుపోటు పొడవడం, మోసం చేయడం చంద్రబాబునాయుడుకు అల వాటేనని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు అన్నారు. బొబ్బిలి మున్సిపాలిటీలోని 26 వార్డు స్వామివారి వీధిలో 'బాబు ష్యూరిటీ –మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నాయకుల తో కలిసి శంబంగి ఇం టింటికీ వెళ్లి ఎన్నికల హామీలు అమలు చేయకుం డా సీఎం చంద్రబాబు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించా రు.ఈ సందర్భంగా శంబంగి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ప్రజలకు పథకాలు అందకపోగా కష్టాలు పెరిగాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏనాడూ ఎరువుల కొరత లేదని, గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సకాలంలో ఎరువుల పంపిణీ జరిగేదని గుర్తు చేశారు. నేడు రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు.చంద్ర బాబు పాలనలో రైతులు,ప్రజలు ఏనాడూ సం తోషం గా లేరన్నారు. నిరుపేద దివ్యాంగుల పింఛ న్లను తొలగిస్తున్నారని, పేదల పొట్టగొట్టి ఏం సాధిస్తారని విమర్శించారు. స్థానిక వార్డు నాయకు డు పార్టీ ఫిరాయించి ఓట్లేసిన ప్రజలకు వెన్ను పోటు పొడిచాడని, చంద్రబాబు ప్రజలను వంచిస్తు న్నాడని, అంతా ఒక గూటిపక్షులేనని ఇలాంటి వ్యక్తులతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.వి.ము రళీకృష్ణ, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగం జి రమేష్‌నాయుడు, నాయకులు వంగపండు శ్రీరాములునాయుడు,దువ్వాన వెంకటరమణ,ప రువాడ సతీష్, పలు వార్డుల ఇన్‌చార్జ్‌లు పాల్గొ న్నారు.

రీవెరిఫికేషన్‌కు దరఖాస్తులు



బాడంగి మండల పరిషత్ కార్యాలయ ఏఓ శ్రీలతకు దరఖాస్తులు అందజేస్తున్న దివ్యాంగులు

బొబ్బిలిరూరల్/తెర్లాం/రామభద్రపురం/బాడంగి: 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగు లకు సెప్టెంబర్ నెల నుంచి పింఛన్ నిలిపివేస్తు న్నట్లు కూటమి ప్రభుత్వం అధికారుల ద్వారా దివ్యాంగులకు నోటీసులు జారీ చేసింది. దీంతో వందలాదిమంది దివ్యాంగులు ఆందోళనకు గురవు తున్నారు. బొబ్బిలి మండలంలో మండలంలో 398 మందికి, తెర్లాం మండలంలో 184 మందికి, రామ భద్రపురంలో 243 మందికి, బాడంగి మండలంలో 219 మందికి పింఛన్ నిలిపి వేయనున్నామని, రీవె రిఫికేషన్ కోసం అప్పీల్ చేసుకోవాలని సచివాలయ సిబ్బంది నోటీసులు అందజేశారు. దీంతో పలువు దివ్యాంగులు రీవెరిఫికేషన్ కోసం బుధవారం ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీ ఓలు, కార్యాలయ ఉద్యోగులకు దరఖాస్తు చేసుకు న్నారు.